స్మార్ట్ బజార్ 'ఫుల్ పైసా వసూల్'

హైదరాబాద్, ఆగస్టు 14: స్మార్ట్ బజార్..ఫుల్ పైసా వసూల్ సేల్ ఆఫర్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది. ఈ నెల 15 నుంచి 19 వరకు ఐదు రోజుల పాటు నిర్వహించనున్న ఈ ఆఫర్లలో అన్ని రకాల ఉత్పత్తులను తగ్గింపు ధరకు విక్రయించనున్నట్లు ఒక ప్రకటనలో వెల్లడించింది. కిరాణా సామాన్లు, గృహోపకరణాలు, ఫ్యాషన్‌పై తగ్గింపునిస్తున్నది. 5కిలోల బాస్మతి రైస్+3 లీటర్ల ఆయిల్ ప్యాకెట్ కలుపుకొని రూ.725కి విక్రయిస్తున్నది. అలాగే ఒకటి కొంటే మరో జీన్స్, రెండు కొంటే మరో రెండు బిస్కెట్ ప్యాకెట్లు, రూ.339కే 500 గ్రాముల బాదం, డిటర్జెంట్లపై 33 శాతం తగ్గింపు ధరతో విక్రయిస్తున్నది. దేశవ్యాప్తంగా ఉన్న 900కి పైగా స్టోర్లలో ఈ ఆఫర్లు అందుబాటులో ఉంచింది.

రిలయన్స్ 'డిజిటల్ ఇండియా సేల్'

ముంబై, ఆగస్టు 14: రిలయన్స్ డిజిటల్ మరోసారి 'డిజిటల్ ఇండియా సేల్'ను ప్రకటించింది. దేశంలో అతిపెద్ద ఎలక్ట్రానిక్ సేల్‌లో భాగంగా కొనుగోలుదారులు 25 శాతం వరకు రాయితీ పొందే అవకాశం ఉంటుందని తెలిపింది. ఈ ఆఫర్లు రిలయన్స్ డిజిటల్, మై జియో స్టోర్ ద్వారా కొనుగోలు చేసినవారికి వర్తించనున్నది. ఈ ఆఫర్లు ఈ నెల 18 వరకు అమలులో ఉండనున్నదని పేర్కొంది. దీంట్లోభాగంగా 55 ఇంచుల యూహెచ్‌డీ టీవీ ప్రారంభ ధర రూ.29,990 కాగా, ఐఫోన్ 13ని కేవలం రూ.47,600కి, ఐఫోన్ 15ని రూ.63,600కి, ఇంటెల్ కోర్ ఐ5 ల్యాప్‌టాప్‌ను రూ.39,999కే, టాప్ లోడ్ వాషింగ్ మెషిన్‌ను రూ.19,990కే అందిస్తున్నది.

స్పైస్‌జెట్ ప్రాఫిట్ డౌన్

న్యూఢిల్లీ, ఆగస్టు 14: విమానయాన సంస్థ స్పైస్‌జెట్ నిరాశాజనక ఆర్థిక ఫలితాలు ప్రకటించింది. జూన్ త్రైమాసికానికిగాను రూ.149.96 కోట్ల ఏకీకృత నికర లాభాన్ని గడించింది. అంతక్రితం ఏడాది ఇదే త్రైమాసికంలో వచ్చిన రూ.204.56 కోట్ల లాభంతో పోలిస్తే 27 శాతం తగ్గినట్లు పేర్కొంది. సమీక్షకాలంలో కంపెనీ ఆదాయం రూ.2,268 కోట్ల నుంచి 2,067 కోట్లకు పడిపోయినట్లు బీఎస్‌ఈకి సమాచారం అందించింది. అటు నిర్వహణ ఖర్చులు రూ.1,917.25 కోట్లకు తగ్గాయి. మరోవైపు, క్యూఐపీ రూట్‌లో రూ.3 వేల కోట్ల నిధుల సేకరణకు బోర్డు అనుమతునిచ్చింది.

ఎగుమతులు డీలా

- జూలైలో 1.20 శాతం క్షీణత
- 33.98 బిలియన్ డాలర్లకే పరిమితం
- 7.45 శాతం పెరిగిన దిగుమతులు
- 23.50 బిలియన్ డాలర్లకు వాణిజ్య లోటు



న్యూఢిల్లీ, ఆగస్టు 14: దేశీయ ఎగుమతులు డీలాపడ్డాయి. వరుసగా 3 నెలలపాటు పెరుగుతూపోయిన భారతీయ ఎక్స్‌పోర్ట్స్.. గత నెల మాత్రం 1.20 శాతం క్షీణించాయి. ఈ ఏడాది జూలైలో 33.98 బిలియన్ డాలర్లకే పరిమితమైనట్టు బుధవారం విడుదలైన అధికారిక గణాంకాల్లో తేలింది. అంతకు ముందు నెల జూన్‌లో 2.56 శాతం పెరిగి 35.20 బిలియన్ డాలర్లుగా ఉన్న విషయం తెలిసిందే. ఇక కేంద్ర ప్రభుత్వ లెక్కల ప్రకారం.. గతంతో పోల్చితే దేశంలోకి దిగుమతులు దాదాపు 7.45 శాతం పెరిగాయి. 57.48 బిలియన్ డాలర్లుగా నమోదయ్యాయి. దీంతో ఎగుమతులు, దిగుమతుల మధ్య వ్యత్యాసమైన వాణిజ్య లోటు 23.50 బిలియన్ డాలర్లుగా ఉన్నది. అంతకు క్రితం నెల జూన్‌లో ఇది 20.98 బిలియన్ డాలర్లుగా ఉంటే.. నిరుడు జూలైలో 19.30 బిలియన్ డాలర్లే.

ముడి చమురు సెగ

జూలైలో దేశంలోకి పెద్ద ఎత్తున జరిగిన ముడి చమురు దిగుమతులు.. వాణిజ్య లోటును పెంచేశాయి. గతంతో చూస్తే 17.44 శాతం పెరిగి 13.87 బిలియన్ డాలర్లకు క్రూడ్ ఆయిల్ ఇంపోర్ట్స్ చేరాయి. ఇక వెండి, ఎలక్ట్రానిక్ గూడ్స్ కూడా భారీగానే దిగాయి. దీంతో దేశీయ దిగుమతుల విలువ అమాంతం పెరిగిపోయింది. మరోవైపు విదేశాలకు పెట్రోలియం ఉత్పత్తుల ఎగుమతులు మునుపటితో పోల్చితే 22.15 శాతం దిగజారి 5.22 బిలియన్ డాలర్లకే పరిమితమయ్యాయి. అయినప్పటికీ ఈ ఏడాది భారతీయ గూడ్స్ అండ్ సర్వీసెస్ ఎక్స్‌పోర్ట్స్ గత ఏడాది నమోదైన 778 బిలియన్ డాలర్లను దాటేస్తాయన్న ఆశాభావాన్ని కేంద్ర వాణిజ్య మంత్రిత్వ శాఖ కనబరుస్తున్నది.

ఏప్రిల్-జూలైలో..

ఈ ఆర్థిక సంవత్సరం (2024-25) ఏప్రిల్-జూలైలో దేశీయ వ్యాపారాత్మక ఎగుమతులు 4.15 శాతం వృద్ధితో 144.12 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి. దిగుమతులూ 7.57 శాతం ఎగిసి 229.70 బిలియన్ డాలర్లకు చేరాయి. దీంతో వాణిజ్య లోటు 85.58 బిలియన్ డాలర్లకు పెరిగిపోయింది. అంతకు ముందు ఆర్థిక సంవత్సరం (2023-24) ఇదే వ్యవధిలో 75.15 బిలియన్ డాలర్లే. ఫలితంగా ఈసారి 10.43 బిలియన్ డాలర్లు పెరిగినట్టైంది. అయితే సేవా రంగ ఎగుమతులు మునుపటితో పోల్చితే 106.79 బిలియన్ డాలర్ల నుంచి 117.35 బిలియన్ డాలర్లకు పెరిగాయి. దిగుమతులు 62.95 బిలియన్ డాలర్లుగా ఉన్నట్టు అంచనా.

> జూలైలో పెట్రోలియం ఉత్పత్తుల ఎగుమతుల్లో క్షీణత.. ఓవరాల్‌గా దేశీయ ఎగుమతుల విలువను గట్టిగానే తగ్గించేసింది. మార్కెట్‌లో ధరల పతనం, అంతర్జాతీయంగా లేని డిమాండ్, పెరిగిన దేశీయ వినియోగం పెట్రోలియం ఉత్పత్తుల ఎగుమతుల్ని అడ్డుకున్నాయి. ఎగుమతుల వృద్ధికి అమెరికా, ఐరోపా, చైనాలకుతోడు ఆఫ్రికా దేశాలపైనా దృష్టి పెడుతున్నాం. ఈ-కామర్స్ మార్కెట్‌లోని అవకాశాలనూ పరిశీలిస్తున్నాం.
>
> -సునీల్ భరత్‌వాల్, కేంద్ర వాణిజ్య కార్యదర్శి

> పెరిగిన రవాణా చార్జీలు, పడిపోయిన వస్తూత్పత్తుల ధరలు, నౌకలు-కంటెయినర్ల కొరత వంటి కారణాలు దేశీయ ఎగుమతుల్ని దెబ్బతీశాయి. అయితే వచ్చే నెల నుంచి పరిస్థితులు మెరుగవుతాయనే అనుకుంటున్నాం. బంగ్లాదేశ్‌లో ఉద్రిక్తతలు తగ్గుముఖం పడుతున్నాయి. కానీ ఇంకా అక్కడి భారతీయ వ్యాపార కార్యకలాపాలు మొదలు కాలేదు. కర్మాగారాలు మూతబడే ఉన్నాయి. ఇది మన టెక్స్‌టైల్ ఇండస్ట్రీకి ప్రతికూలమే.
>
> -అశ్వనీ కుమార్, భారతీయ ఎగుమతి సంస్థల సమాఖ్య అధ్యక్షుడు

నష్టాల్లో ఓలా

ముంబై, ఆగస్టు 14: విద్యుత్‌తో నడిచే ద్విచక్ర వాహన తయారీ సంస్థ ఓలా ఎలక్ట్రిక్ మొబిలిటీ నష్టాల పరంపర కొనసాగుతున్నది. జూన్‌తో ముగిసిన మూడు నెలల కాలానికిగాను సంస్థ రూ.347 కోట్ల నష్టం వచ్చినట్లు ప్రకటించింది. క్రితం ఏడాది ఇదే త్రైమాసికంలోనూ రూ.267 కోట్లు నష్టపోయింది. సమీక్షకాలంలో కంపెనీ ఆదాయం రూ.1,243 కోట్ల నుంచి రూ.1,644 కోట్లకు చేరుకున్నట్లు వెల్లడించింది. నిర్వహణ ఖర్చులు రూ.1,849 కోట్లకు పెరగడం, వాహన ధరలు తగ్గించడం వల్లనే నష్టాలు వచ్చాయని పేర్కొంది. గత త్రైమాసికంలోసంస్థ 1,25,198 యూనిట్ల వాహనాలను విక్రయించింది.

ఎంటార్ లాభంలో క్షీణత

హైదరాబాద్, ఆగస్టు 14: ప్రస్తుత ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో పన్నులు చెల్లించిన తర్వాత రూ.4.4 కోట్ల నికర లాభాన్ని ఆర్జించినట్లు ఎంటార్ టెక్నాలజీస్ ప్రకటించింది. 2023-24 ఏడాది ఇదే త్రైమిసికంలో వచ్చిన రూ.4.9 కోట్ల లాభం కంటే ఇది 9.1 శాతం తక్కువ. అలాగే కంపెనీ ఆదాయం రూ.143 కోట్ల నుంచి రూ.128.3 కోట్లకు పడిపోయినట్లు వెల్లడించింది.

రాంకీ ఇన్‌ఫ్రా లాభం 68 కోట్లు

హైదరాబాద్, ఆగస్టు 14: ప్రస్తుత ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో రూ.67.58 కోట్ల నికర లాభాన్ని గడించింది రాంకీ ఇన్‌ఫ్రా. 2023-24 ఏడాది ఇదే త్రైమాసికంలో ఆర్జించిన రూ.101.34 కోట్ల లాభంతో పోలిస్తే 33.31 శాతం తగ్గింది. కంపెనీ విక్రయాలు మాత్రం ఏడాది ప్రాతిపదికన 2.21 శాతం పెరిగి రూ.569.13 కోట్లకు చేరుకున్నాయి.

వరుస పతనాలకు బ్రేక్

- ఐటీ షేర్ల దన్నుతో లాభపడిన సూచీలు

ముంబై, ఆగస్టు 14: దేశీయ స్టాక్ మార్కెట్ల వరుస పతనాలకు బ్రేక్‌పడింది. ఐటీ సూచీల ర్యాలీకి తోడు అమెరికా మార్కెట్లు లాభాల్లో ముగియడం సూచీలకు దన్నుగా నిలిచాయి. సెప్టెంబర్ సమీక్షలోనే ఫెడరల్ రిజర్వు వడ్డీరేట్లను తగ్గించే అవకాశాలు ఉన్నట్లు వచ్చిన సంకేతాలు మదుపరులను కొనుగోళ్ల వైపు నడిపించాయి. ఒక దశలో 250పాయింట్లకు పైగా లాభపడిన 30 షేర్ల ఇండెక్స్ సూచీ సెన్సెక్స్ చివరకు 149.85 పాయింట్లు లాభపడి 79,105.88 వద్ద ముగిసింది. మరో సూచీ నిఫ్టీ స్వల్పంగా 4.75 పాయింట్లు లాభపడి 24,143.75 వద్ద స్థిరపడింది. అంతర్జాతీయ మార్కెట్లు తిరిగి కోలుకోవడం దేశీయ సూచీలకు కలిసొచ్చిందని, అమెరికా ద్రవ్యోల్బణ గణాంకాలు ఆశాజనకంగా ఉండనున్నట్లు వచ్చిన సంకేతాలు కొనుగోళ్ల వైపు నడిపించాయని జియోజిట్ ఫైనాన్షియల్ సర్వీసెస్ హెడ్ వినోద్ నాయర్ తెలిపారు.



ఐటీ షేర్లలో జోష్

ఐటీ రంగ షేర్లు భారీగా పుంజుకున్నాయి. టీసీఎస్ షేరు అత్యధికంగా 2 శాతం లాభపడి టాప్ గెయినర్‌గా నిలిచింది. దీంతోపాటు హెచ్‌సీఎల్, టెక్ మహీంద్రా, ఇన్ఫోసిస్‌లతోపాటు మహీంద్రా, ఎయిర్‌టెల్, టాటా మోటర్స్, ఎస్బీఐ, టైటాన్, ఐటీసీ, మారుతి, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్‌లు లాభాల్లో ముగిశాయి. కానీ, అల్ట్రాటెక్ సిమెంట్, ఇండస్‌ఇండ్ బ్యాంక్, యాక్సిస్ బ్యాంక్, ఐసీఐసీఐ బ్యాంక్, కొటక్ బ్యాంక్, రిలయన్స్‌లు నష్టపోయాయి.

గనుల షేర్లు ఢమాల్

ఖనిజాలు, గనులు కలిగిన భూములపై రాయల్టీ విధించే హక్కు రాష్ట్రాలకు ఉంటుందని సుప్రీంకోర్టు స్పష్టం చేయడంతో ఈ రంగ షేర్లు కుప్పకూలాయి. ఏప్రిల్ 1, 2005 నుంచి రాయిల్టీని పొందేలా రాష్ట్రాలకు వీలు కల్పిస్తూ తీసుకున్న నిర్ణయం మైనింగ్ పరిశ్రమపై ఆర్థిక భారం పడనున్నది. దీంతో ఈ రంగ షేర్లు ఆరు శాతం వరకు నష్టపోయాయి. దేశీయ ఇనుప ఖనిజ ఉత్పత్తి దిగ్గజం ఎన్ఎండీసీ షేరు అత్యధికంగా 6 శాతం నష్టపోగా, హిండ్ కాపర్ 4 శాతం, నాల్కో 2.7 శాతం చొప్పున పతనం చెందాయి. రంగాలవారీగా చూస్తే ఐటీ రంగం సూచీ 1.41 శాతం, కన్జ్యూమర్ డ్యూరబుల్ షేర్లు లాభాల్లో ముగియగా..కమోడిటీస్, ఎనర్జీ, టెలికం, యుటిలిటీ, మెటల్, పవర్, రియల్టీ, సర్వీసెస్ రంగ సూచీలు నష్టపోయాయి.

నేడు మార్కెట్లకు సెలవు

స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా గురువారం స్టాక్ మార్కెట్లు సెలవు పాటించనున్నాయి. దీంతో ఈ వారంలో నాలుగు రోజులు ట్రేడింగ్ జరగనున్నది. తిరిగి శుక్రవారం సూచీలు యథావిధిగా పనిచేయనున్నాయి.

పీవీలకు తగ్గుతున్న ఆదరణ

జూలైలో అమ్మకాలు 3.41 లక్షల యూనిట్లే: సియామ్

న్యూఢిల్లీ, ఆగస్టు 14: దేశవ్యాప్తంగా ప్యాసింజర్ వాహన విక్రయాలకు ఆదరణ తగ్గుతున్నది. గడిచిన నెలలో అమ్మకాలు 2.5 శాతం తగ్గి 3,41,510 యూనిట్లకు పడిపోయాయని భారత ఆటోమొబైల్ తయారీదారుల సంఘం(సియామ్) తన నెల వారి నివేదికలో వెల్లడించింది. అధిక బేస్ రేటు కారణంగా అమ్మకాలు తగ్గాయని పేర్కొంది. జూలై 2023లో 3,50,355 యూనిట్లు అమ్ముడయ్యాయి.

- ప్యాసింజర్ కార్ల విక్రయాలు ఏడాది ప్రాతిపదికన 12 శాతం తగ్గి 96,652 యూనిట్లకు పడిపోయాయి.
- ద్విచక్ర వాహన విక్రయాలు 12.5 శాతం పెరిగి 14,41,694 యూనిట్లకు చేరాయి. గతేడాది 12,82,054 యూనిట్లుగా ఉన్నాయి.
- మోటర్‌సైకిల్ హోల్‌సేల్ అమ్మకాలు 4.1 శాతం ఎగబాకి 8,50,489లకు చేరుకున్నాయి. అంతక్రితం ఏడాది 8,17,206 యూనిట్లు.
- స్కూటర్ అమ్మకాలు ఏడాది ప్రాతిపదికన 29.2 శాతం వృద్ధి చెంది 5,53,642 యూనిట్లకు చేరాయి.
- త్రిచక్ర వాహన హోల్‌సేల్ విక్రయాలు 5.1 శాతం అధికమై 56,204 యూనిట్ల నుంచి 59,073లకు చేరుకున్నాయి.

పర్యాటకానికి హాలిడే జోష్

దేశ, విదేశీ ప్రాంతాలకు ఒక్కసారిగా పెరిగిన ప్రయాణాలు

న్యూఢిల్లీ, ఆగస్టు 14: పర్యాటక, ఆతిథ్య సేవల రంగాల్లో వరుస సెలవులు నూతనోత్సాహాన్ని నింపుతున్నాయి. పాఠశాలలు, కళాశాలల విద్యార్థులకుతోడు ప్రభుత్వ, పలు ప్రైవేట్ రంగ సంస్థల ఉద్యోగులకు ఒకేసారి 4-5 రోజులు హాలీడేస్ రావడంతో ఇదే ఛాన్స్ అంటూ అంతా ప్రయాణాలకు సిద్ధమవుతున్నారు మరి. ఎవరి వీలును బట్టివారు దేశ, విదేశీ ప్రాంతాలకు టూర్లు ప్లాన్ చేసుకుంటున్నారు. దేశీయంగా గోవా, ఉదయ్‌పూర్, లోనవాలా, జైపూర్, ఊటీ, కొడైకెనాల్, మున్నార్, మహాబలేశ్వర్, వారణాసి, పూరీ తదితర చోట్లకు టూరిస్టులు పెరుగుతున్నట్టు ఆయా రంగాల వర్గాలు చెప్తున్నాయి. అలాగే అంతర్జాతీయంగా బ్యాంకాక్, సింగపూర్, పుకెట్, దుబాయ్, బాలీ, పట్టాయ, కొలంబోలకు రద్దీ ఉన్నట్టు పర్యాటక సేవల సంస్థ మేక్‌మైట్రిప్, ఆన్‌లైన్ వసతి సదుపాయం బుకింగ్స్ వేదిక ఎయిర్‌బీఎన్‌బీ పేర్కొంటున్నాయి. కాగా, తెలుగు రాష్ట్రాల్లో ఇప్పటికే చాలావరకు స్కూళ్లు, కాలేజీలకు 5 రోజులు సెలవులిచ్చారు. స్వాతంత్ర్య దినం, వరలక్ష్మీ వ్రతం, ఆదివారం, రాఖీ పండుగల దృష్ట్యా మెజారిటీ విద్యా సంస్థలు ఈ హాలీడేసను ప్రకటించాయి.

టాప్-5 సెర్చింగ్‌లో..

సెలవుల దృష్ట్యా ఎక్కడికి టూర్ వేస్తే బాగుంటుందని వెతికిన ప్రాంతాల్లో బెంగళూరు, ముంబై, ఢిల్లీ, చెన్నై, హైదరాబాద్ టాప్-5లో నిలిచాయని బుకింగ్.కామ్ తెలిపింది. గత నెల 28-31 తేదీల్లో ఎక్కువగా సెర్చ్ చేశారని వెల్లడించింది. శ్రీలంక, మాల్దీవులు, ఇండోనేషియాలకూ డిమాండ్ ఉన్నట్టు వివరించింది.

నేడే బ్రహ్మాండమైన విడుదల

సంధ్య 35 ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

మెగా 70 - దిల్‌సుఖ్‌నగర్ | ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ | సెన్సేషన్ ఎ/సి - ఖైరతాబాద్
భ్రమరాంబ 70 - కూకట్‌పల్లి | వెంకటరమణ - కాచిగూడ | తాళ్ళూరి ఎ/సి - ఇ.సి.ఐ.ఎల్

PVR ఆర్.కె - బంజారాహిల్స్, PVR సెంట్రలిమాల్- పంజాగుట్ట, PVR ఇన్‌ఆర్బిట్‌మాల్- మాదాపూర్, PVR నెక్టస్ మాల్ - కూకట్‌పల్లి, PVR గలేరియా - పంజాగుట్ట, PVR పీవిఆర్- ఎర్రమంజిల్, PVR పీవిఆర్ - మూసారంబాగ్, PVR ప్రెస్టన్ ప్లేమ్ - గచ్చిబౌలి, PVR ఐకాన్ - హైటెక్ సిటీ, PVR ATRIUM మాల్-గచ్చిబౌలి, PVR ఎస్2 ఎ/సి - మల్లాపూర్, INOX ఐనాక్స్ - బంజారాహిల్స్, INOX జి.ఎస్.ఎమ్ - మదీనాగూడ, INOX ఎం.పి.మాల్- కాచిగూడ, INOX సత్యనెక్లిస్ మాల్స్ - కవాడిగూడ, INOX అశోక ఎ/సి - వై.జంక్షన్, Cinépolis లులు మాల్- కూకట్‌పల్లి, Cinépolis CCPL- మల్కాజ్‌గిరి, Cinépolis డి.ఎస్.ఎల్-ఉప్పల్, Cinépolis మంత్రామాల్ - అత్తాపూర్, Cinépolis సుధ ఎ/సి - శాలిబండ, మీరజ్ సినిమాస్ - దిల్‌సుఖ్‌నగర్, మీరజ్ సినిమాస్ - ఐడిఏల్, మీరజ్ సినిమాస్ - చందానగర్, రాఘవేంద్ర- మల్కాజ్‌గిరి, లక్ష్మీనరసింహ- మియాపూర్, సినీ స్క్వేర్ -ఉప్పల్, టివోలి - సికింద్రాబాద్, విజయలక్ష్మీ- ఎల్‌బినగర్, ఎఎఎ ఎ/సి - అమీర్‌పేట్, అపర్ణ సినీమాస్ - నల్లగండ్ల, AMB ఎఎంబి ఎ/సి -గచ్చిబౌలి, సినీప్లానెట్ ఎ/సి - కొంపల్లి, ఎంక్యూబ్- అత్తాపూర్, సినీమార్ట్- ఆర్.సి.పురం, శివగంగ - దిల్‌సుఖ్‌నగర్, ఏషియన్‌రాధిక- కాప్రా, లక్ష్మీకళ - మూసాపేట్, ప్రసాద్- ఎన్.టి.ఆర్.గార్డెన్స్, జెపి ఎ/సి - చందానగర్, విజయలక్ష్మీ-ఎల్‌బినగర్, ఎం.జె.ఆర్ - నారపల్లి, షా కాంప్లెక్స్ - చింతల్, GPR జిపిఆర్-కూకట్‌పల్లి

జెమిని ఎ/సి - వరంగల్, పివిఆర్‌యస్2 - వరంగల్, శ్రీదేవి ఎ/సి - హన్మకొండ, ముకుంద - మహబూబాబాద్, స్వర్ణ 70 ఎ/సి - జనగాం, సాయిరామ్ - ఖమ్మం, పరమేశ్వర - కొత్తగూడెం, వెంకటేశ్వర - కరీంనగర్, ఆర్ఆర్ శ్రీనివాస - కరీంనగర్, SVC ప్రతిమా - కరీంనగర్, న్యూఅశోక - గోదావరిఖని, ఎవిడి తిరుమల - మహబూబ్‌నగర్, శ్రీనివాస ఎ/సి - వనపర్తి, పరమేశ్వరి - షాద్‌నగర్, SVC వెంకటేశ్వర - గద్వాల్, రామకృష్ణ - నాగర్‌కర్నూల్, వెంకటేశ్వర ఎ/సి - జడ్చర్ల, భవాని ఎ/సి - కొత్తకోట, పివిఎన్ సినీమ్యాక్స్ - నల్గొండ, రంగ ఎ/సి - కోదాడ, విష్ణురామ్ ఎ/సి - కోదాడ, హరిహర ఎ/సి - జమ్మికుంట, అలంకార్ - సూర్యాపేట్, ఏషియన్ తిరుమల - సూర్యాపేట్, ఏషియన్ శ్రీనివాస - మిర్యాలగూడ, విట్రోస్ ఎ/సి - మిర్యాలగూడ, పివిఆర్ వేణు మాల్ - నిజామాబాద్, ఉషాప్రసాద్ - నిజామాబాద్, ఏషియన్ ప్రియా - కామారెడ్డి, పివిఆర్ జీవన్ రెడ్డి - ఆర్మూర్, నటరాజ్ డీలక్స్ - ఆదిలాబాద్, ఏషియన్ సాయిదత్త 35 - మెదక్, SVC జెమిని - మంచిర్యాల, శ్రీనివాస ఎ/సి - సిద్దిపేట్, సినీమ్యాక్స్ ఎ/సి - జహీరాబాద్, రుక్మిణి ఎ/సి - సంగారెడ్డి, తిరుమల ఎ/సి - గజ్వేల్, శాంతమహల్ - తాండూర్, మిరాజ్ ఎ/సి - రాయచూర్, అమర్ ఎ/సి - గంగావతి

MYTHRI MOVIE DISTRIBUTORS LLP

UNANIMOUS EPIC BLOCKBUSTER విజయవంతమైన 50వ రోజు



సంధ్య 70 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 8.00AM,9.30PM
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

PVR ఆర్.కె - బంజారాహిల్స్, PVR సెంట్రలిమాల్- పంజాగుట్ట, PVR ఇన్‌ఆర్బిట్‌మాల్- మాదాపూర్, PVR నెక్టస్ మాల్ - కూకట్‌పల్లి, PVR గలేరియా - పంజాగుట్ట, PVR పీవిఆర్- ఎర్రమంజిల్, PVR పీవిఆర్ - మూసారంబాగ్, PVR ప్రెస్టన్ ప్లేమ్ - గచ్చిబౌలి, PVR ఐకాన్ - హైటెక్ సిటీ, PVR ATRIUM మాల్-గచ్చిబౌలి, PVR ఎస్2 ఎ/సి - మల్లాపూర్, INOX ఐనాక్స్ - బంజారాహిల్స్, INOX జి.ఎస్.ఎమ్ - మదీనాగూడ, INOX ఎం.పి.మాల్- కాచిగూడ, INOX సత్యనెక్లిస్ మాల్స్ - కవాడిగూడ, INOX అశోక ఎ/సి - వై.జంక్షన్, Cinépolis లులు మాల్- కూకట్‌పల్లి, Cinépolis CCPL- మల్కాజ్‌గిరి, Cinépolis డి.ఎస్.ఎల్-ఉప్పల్, Cinépolis మంత్రామాల్ - అత్తాపూర్, Cinépolis సుధ ఎ/సి - శాలిబండ, మీరజ్ సినిమాస్ - దిల్‌సుఖ్‌నగర్, మీరజ్ సినిమాస్ - ఐడిఏల్, మీరజ్ సినిమాస్ - చందానగర్, రాఘవేంద్ర- మల్కాజ్‌గిరి, లక్ష్మీనరసింహ- మియాపూర్, సినీ స్క్వేర్ -ఉప్పల్, టివోలి - సికింద్రాబాద్, విజయలక్ష్మీ- ఎల్‌బినగర్, ఎఎఎ ఎ/సి - అమీర్‌పేట్, అపర్ణ సినీమాస్ - నల్లగండ్ల, AMB ఎఎంబి ఎ/సి -గచ్చిబౌలి, సినీప్లానెట్ ఎ/సి - కొంపల్లి, ఎంక్యూబ్- అత్తాపూర్, సినీమార్ట్- ఆర్.సి.పురం, శివగంగ - దిల్‌సుఖ్‌నగర్, ఏషియన్‌రాధిక- కాప్రా, లక్ష్మీకళ - మూసాపేట్, ప్రసాద్- ఎన్.టి.ఆర్.గార్డెన్స్, జెపి ఎ/సి - చందానగర్, విజయలక్ష్మీ-ఎల్‌బినగర్, ఎం.జె.ఆర్ - నారపల్లి, షా కాంప్లెక్స్ - చింతల్, GPR జిపిఆర్-కూకట్‌పల్లి

జెమిని ఎ/సి - వరంగల్, పివిఆర్‌యస్2 - వరంగల్, రాధిక ఎ/సి - వరంగల్, మమత ఎ/సి - కరీంనగర్, తిరుమల ఎ/సి - ఖమ్మం, ఎవిడి తిరుమల - మహబూబ్‌నగర్, విజయ ఎ/సి - నిజామాబాద్, పివిఆర్ వేణు మాల్ - నిజామాబాద్, జెమిని - మంచిర్యాల, నారాయణ ఎ/సి - నిర్మల్, SVC మల్టిప్లెక్స్ - గద్వాల్

GLOBAL CINEMAS LLP

సప్తగిరి 70 ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00

భ్రమరాంబ 70 ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి 2.45,9.45 | మహాలక్ష్మీ కాంప్లెక్స్ - కొత్తపేట్ 11.15,2.30,6.15,9.45

PVR ఆర్.కె ఎ/సి - బంజారాహిల్స్, PVR సెంట్రలిమాల్- పంజాగుట్ట 4.40PM, PVR ఇన్‌ఆర్బిట్‌మాల్- మాదాపూర్ 1.20PM, PVR నెక్టస్ మాల్ - కూకట్‌పల్లి 10.30PM, PVR గలేరియా - పంజాగుట్ట 1.20PM, PVR పీవిఆర్- ఎర్రమంజిల్ 1.00PM, PVR పీవిఆర్ - మూసారంబాగ్ 1.00PM, PVR ప్రెస్టన్ ప్లేమ్ - గచ్చిబౌలి 4.30PM, PVR ఐకాన్ - హైటెక్ సిటీ 1.20PM, PVR ATRIUM మాల్-గచ్చిబౌలి 1.20PM, PVR PRISM మాల్-గచ్చిబౌలి 4.00PM, PVR ఎస్2 సినిమాస్ ఎ/సి - మల్లాపూర్, INOX ఐనాక్స్ - బంజారాహిల్స్ 14.15PM, INOX GSM - మదీనాగూడ 1.40PM, INOX ఎం.పి.మాల్- కాచిగూడ 1.40PM, INOX సత్యనెక్లిస్ మాల్స్ - కవాడిగూడ 1.35PM, INOX అశోక - వై.జంక్షన్ 4.15PM, INOX Prism - గచ్చిబౌలి 4.00PM, AMR ఎఎంఆర్- మౌలాలి 2.15PM, MOVIETIME ప్లాటినమ్-అమీర్‌పేట్ 1.30PM, MOVIETIME స్కైమాల్-సనత్‌నగర్ 7.30PM, MOVIETIME ప్లాటినమ్ - గచ్చిబౌలి 8.15PM, Cinépolis లులు మాల్- కూకట్‌పల్లి 4.50PM, Cinépolis CCPL- మల్కాజ్‌గిరి 4.40PM, Cinépolis DLS - ఉప్పల్ 1.55,11.00PM, Cinépolis మంత్రామాల్ - అత్తాపూర్ 1.45PM, Cinépolis సుధ ఎ/సి - శాలిబండ, మీరజ్ - దిల్‌సుఖ్‌నగర్ 4.20PM, మీరజ్ - ఐడిఏల్ 4.30PM, మీరజ్ - చందానగర్ 4.20PM, రాఘవేంద్ర ఎ/సి - మల్కాజ్‌గిరి, లక్ష్మీనరసింహ - మియాపూర్, సినీ స్క్వేర్ -ఉప్పల్ 1.20PM, సికింద్రాబాద్ 10.45,4.50PM, ఎఎఎ - అమీర్‌పేట్ 1.20PM, అపర్ణ సినీమాస్ - నల్లగండ్ల 1.50,4.40PM, AMB ఎఎంబి -గచ